


19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 21 జనవరి 2026 పేజీలు 10

# పారిశుధ్ధ్యంపై సమీక్ష

- అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన అధ్యక్షతన సమీక్షా సమావేశం
- పాల్గొన్న జోనల్ కమిషనర్లు,డిప్యూటీ కమిషనర్లు




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ మీటింగ్ హాల్?లో మంగళవారం అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన ఐఏఎస్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇంటి ఇంటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు. ప్రతి ఇంటి నుంచి నేరుగా చెత్త సేకరణ జరగాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.అలాగే వ్యాపార సంస్థలు తమ చెత్తను ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా అందజేయాలని, నిబంధనలు పాటించని షాపులపై పెనాల్టీ విధించాలని నిర్ణయించారు. ఈ విషయంపై వ్యాపారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో చేపట్టే

మిగతా 2లో

# నిబంధనలు పాటించాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ సూచించారు. మంగళవారం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నత్తి అన్నారం వార్డు కార్యాలయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ, గతంలో ప్రజలు వివిధ వ్యాధుల వల్ల మృతి చెందేవారని, అయితే ప్రస్తుతం అత్యధికంగా రోడ్డు ప్రమాదాలే ప్రాణాలు తీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ పెద్దలు, యువత, విద్యార్థులు మరణించడంతో ఎన్నో కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోతున్నాయని అన్నారు.ప్రధానంగా వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్లే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. క్షణిక నిర్లక్ష్యం జీవితకాల విషాదంగా మారుతుందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, లైసెన్స్ లేని మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.ఇటీవల చోటుచేసుకున్న పలు ప్రమాదాలకు డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడటమే కారణమని వివరించారు. తమ కుటుంబాల్లోనూ ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా పిల్లలు, బంధువులు, స్నేహితులకు రోడ్డు భద్రత నియమాలు తెలియజేసి అవగాహన కల్పించాలని సీఐ ప్రజలకు పిలుపునిచ్చారు. బండ్లగూడ టీఎసచవతీతీచర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ, తమ సంస్థలో డ్రైవర్లు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా తరచూ వైద్య పరీక్షలు నిర్వహిస్తూ భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ టీఎసచవతీతీచర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ, నాగోల్ రవాణా శాఖ అధికారి అభిలాష్, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకల ఏర్పాట్లను ఎంతో పకడ్బందిగా చేపట్టాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జి. జితేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 30వ తేదిన బాలుఘాట్‌లో నిర్వహించే మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకను సందర్భంగా చేపట్టవల్సిన ఏర్పాట్లపై డి.ఆర్.ఓ.వెంకటాచారి,అడిషనల్ డి.సి.పి.వేణుగోపాల్‌రెడ్డిలతోకల్సి పాల్గొని టూరిజం,పోలీస్,రెవెన్యూ,ఆర్.అండ్ బి.,విద్యుత్,బల్దియా, విద్యాశాఖ,ఫైర్,మెడికల్,సమాచార శాఖ అధికారులతోకల్సి చేపట్టవల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు,ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటున్నందున ఏర్పాట్లను భారీ ఏత్తున చేపట్టాలన్నారు. వేడుకల్లో ప్రోటోకాల్స్‌ను తప్పకుండా పాటించాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏక్కడకూడా తప్పిదాలు జరుగకుండా అధికారులు నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. బాపూఘాట్,ఫోటో మెమోరియల్ ఆడిటోరియం, మహాత్మాగాంధీ విగ్రహానికి పూలతో అందంగా అలంకరించాలని, ఏప్పుడికప్పుడు అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని,పారిశుధ్య పనులు ఏప్పటికప్పుడు చేపట్టాలని ఆయన ఆదేశించారు. తాగునీరు,నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ అందుబాటులో ఉంచాలని, వేడుకలకు వచ్చే అతిథులకు,ఇతరులకు ఇబ్బంది లేకుండా,ఆదిశగా ఏర్పాట్లు ఉండాలని, లైన్ డిపార్టుమెంట్ అధికారులు ముందుగా బాపూఘాట్‌కువెళ్ళి పరిశీలించాలని ఆయన సూచించారు. వేడుకల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 200 మంది పిల్లలు పాల్గొంటున్నందున,వారికి గైడ్ తప్పక ఉండాలని,ఆలేజ్ వచ్చే వి.ఐ.పి. విద్యార్థుల గ్యాలరీలు వేరుగా ఉండాలన్నారు. వచ్చే అతిథులు ఏంట్రీ, ఏగ్జిట్ గేట్స్‌వద్ద ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని, బాపూఘాట్ ప్రాంతంలో మెడికల్ శిబిరాలతోపాటు అంబులెన్స్,మొబైల్ టాయిలెట్స్‌కూడా ఏర్పాటు చేయాలని,పిల్లలకు స్నాక్స్,వాటర్ బాటిల్స్ అందించాలని ఆయన సూచించారు. సర్వ మత పెద్దలకు సమాచారం ఇవ్వాలని, ఘాట్‌వద్ద,ఆడిటోరియంవద్ద వి.ఐ.పి.లకు ఇబ్బంది కలుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్,టూరిజం జి.ఎం. సూర్యనారాయణ,డిప్యూటీ ఐఓస్, గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్యతోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ కాలనీలో ధర్మ రక్షణ సభ - చలో బాలాపూర్‌కు సన్నాహక సమావేశం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపీహెచ్?బీ కాలనీలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో కేపీహెచ్?బీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో ధర్మ రక్షణ సభ (చలో బాలాపూర్ కార్యక్రమానికి సంబంధించిన ప్రిపరేషన్ మీటింగ్) ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రీతం రెడ్డి మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చలో బాలాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీవన్ , వినయ్ సాయి, కో–కన్వీనర్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట్ గౌడ్, సుభాష్, రాజారెడ్డి, పవన్ బీజేపీ నాయకులు నరసింహులు , కోటేశ్వరరావు , చెన్నారెడ్డి , శ్రీనివాస్ , గాంధీ రాజు , వరలక్ష్మి, సులోచన, ఉమా, ప్రశాంత్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీకి చెందిన కన్వీనర్లు, కో–కన్వీనర్లు, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఈ ధర్మ రక్షణ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చేనేత కార్మికుల రెండో దఫా రుణమాఫీ విడుదల చేయాలి

హయత్ నగర్, మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్లు చేనేత కార్మికుల రెండో దఫా రుణమాఫీని ప్రభుత్వం విడుదల చేయాలని చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు కోరారు. మంగళవారం సహారా ఎస్టేట్లో ఏర్పాటు చేసిన ప్రెస్మీట్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 6,784 మందిలబ్ధి దారులు ఉండగా కార్మికుల పోరాట ఫలితంగా ప్రభుత్వం మొదటిదాఫాలో 33 కోట్ల రూపాయలు విడుదల చేసిందని, మిగిలిన 16 కోట్ల 27లక్షలు రూపాయలను వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు బ్యాంక్ ల ఖాతా ల్లో వెంటనే జమ చేయాలని కోరారు. కేవలం 48కోట్ల రూపాయలను రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ని నెరవేర్చుకోవడానికి కూడా ఏడాది న్నర సమయం పట్టిందని, అది కూడా ఎన్నికల తాయిలాలు లాగా విడుదల చేయడం సిగ్గుగా ఉందన్నారు. ఆయా జిల్లాల జౌళి శాఖ అధికారులు బ్యాంకర్ల తో మాట్లాడి లబ్ది దారులకు వడ్డీ మాఫీ సమాచారం తెలియజేయాలనీ కోరారు. చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ లోన్ రుణ మాఫీ కూడా చేసి, కొత్త లోన్ లు




మంజూరు చేసి,చేనేత సహకార సంఘాలను పునరుద్దరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంగం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్, రాష్ట్ర కార్యదర్శి నరహరి, శ్రీశైలం, పెంటయ్య, శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రాస్ కంట్రీ రేస్‌లో ప్రతిభ చాటిన హయత్ నగర్ స్టూడెంట్స్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉస్మానియా విశ్వవిద్యాలయం సింథటిక్ ట్రాక్ లో మంగళవారం నిర్వహించిన అంత కళాశాల క్రాస్ కంట్రీ రేసులో హయత్ నగర్ టీం ఛాంపియన్షిప్ గెలుచుకుంది. ఫిజికల్ ఎడ్యుకేషన్ భాగానికి చెందిన బాలుర జట్టు రెండో స్థానాన్ని కైవసం చేస్తుంది. బాలికల జట్టు మూడో స్థానం సాధించినట్లు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు.



కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ అనిత, అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

# వాసవి మాతకు ప్రత్యేక పూజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ ప్రోగ్రాం



హయత్ నగర్, మేజర్ న్యూస్: రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ పోలీసులు మంగళవారం కామినేని ఫ్లైఓవర్ పక్కన భరత్ నగర్ మార్చి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్ల ఆధ్వర్యంలో ధర్నా!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఇన్‌ఫార్మల్ లేబరర్స్ వర్కర్స్ ఫెడరేషన్–ఐఎల్‌డబ్ల్యూఎఫ్ సంక్షేమ సమాఖ్య ఛైర్మెన్ మీర్ ఇనాయత్ ఆలీబాక్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ల నిరసన ప్రదర్శన ధర్నా చౌక్‌లో జరిగింది. డిస్ట్రిక్ట్ ఆటోలు నగరంలోకి రావద్దని ఆటోడ్రైవర్ల నేతలు కోరారు. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో తమ సత్తా చూపుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఇతర జిల్లా ల నుండి వచ్చే ఆటోలపై ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. ప్రైవేట్ ఫైనాన్షియర్ల ఆగడాలను అరికట్టాలని కోరారు.ఆటో బంధు ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై సమీక్ష




**మొదటి పేజీ తరువాయి :**

పారిశుద్ధ్య చర్యలే అత్యంత కీలకం అని అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన తెలిపారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్?లో రహదారుల నిర్వహణ ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త తొలగించాలని, ఫ్లైఓవర్ల పై మట్టి, ఇసుక, వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ లోటుపాట్లను సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రతి షాపు మరియు కమర్షియల్ ఏరియాలోని దుకాణాల్లో డస్ట్?బిన్ ఏర్పాటు తప్పనిసరి, లేనిచో పెనాల్టీ విధిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు హేమంత్ ఐఏఎస్ (శేరిలింగంపల్లి), అపూర్వ చౌహాన్ ఐఏఎస్ (కూకట్?పల్లి), సందీప్ కుమార్ ఐఏఎస్ (కుత్బుల్లాపూర్)తో పాటు అన్ని జోన్లకు చెందిన డిప్యూటీ కమిషనర్లు, డీఈ లు, ఎస్ డబ్ల్యూ ఎం అధికారులు, రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: కొత్తపేట డివిజన్ న్యూ నాగోల్ శ్రీ వాసవి మాత సేవాసమితి ఆధ్వర్యంలో కమర్షియల్ టాక్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొని పంచామృత అభిషేకం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, ఆర్యవైశ్య వాసవి మాత సేవా సమితి అధ్యక్షుడు ఎర్రమళ్ళ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఫతేనగర్‌లో వాసవీ మాత ఆత్మర్పణ దినం భక్తి శ్రద్ధలతో నిర్వహణ

## అమ్మవారికి కిస్మిస్ దండ అలంకరణ, సామూహిక కుంకుమార్చన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫతేనగర్?లోని శ్రీ కన్యకాపరమేశ్వరి నగరేశ్వర అయ్యప్ప దేవస్థానంలో వాసవీ మాత ఆత్మర్పణ దినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని కిస్మిస్ దండతో విశేషంగా అలంకరించి, ఆలయాన్ని భక్తి వాతావరణంతో ముంచెత్తారు. కార్యక్రమంలో మహిళలచే సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించబడగా, అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నప్రసాదం దాతలుగా చైర్మన్ శివపురం రామయోగి -- ప్రమీల దంపతులు సేవలందించారు. వారి సేవాభావాన్ని భక్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు దాచేపల్లి నాగేష్ గుప్తా, బొడ్డు కోటేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, వీరేశ్ గుప్తా, షణ్ముఖనాథ్ గుప్తా (టీఎస్) తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవీ మాత ఆశీస్సులు పొందారు.

## తప్పుడు కేసులతో పోరాట పటిమను దెబ్బతీయలేరు : ఎర్రబెల్లి సతీష్ రావు

### హరీశ్ రావుకు బీఆర్ఎస్ శ్రేణుల సంఘీభావం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసి, మాజీ మంత్రి హరీశ్ రావు పోరాట పటిమను దెబ్బతీయాలని ప్రయత్నించినా, ఆయన ఆత్మవిశ్వాసం, ప్రజల పక్షాన నిలబడే సంకల్పం చెక్కుచెదరదని ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ఆయన ధైర్యసాహసాలు ఏ పరిస్థితుల్లోనూ చతికిలబడవని పేర్కొన్నారు. మంగళవారం మళ్లీ సిట్ విచారణలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు కి సంఘీభావంగా, బీఆర్ఎస్ భవన్ వద్ద బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు శ్రీ ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు ప్రకటించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులను ఆయుధంగా ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రజల తరపున నిర్భయంగా ప్రశ్నించే నేతలపై ఒత్తిళ్లు తీసుకురావడం ప్రజాస్వామ్యానికి ముప్పని అభిప్రాయపడ్డారు. హరీశ్ రావు ఎలాంటి ఒత్తిళ్లకూ లొంగకుండా, ప్రజల కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యతతో నిలుస్తాయని, నాయకులపై అన్యాయ చర్యలు కొనసాగితే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బండచెరువు అభివృద్ధి పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు వాకర్స్ పార్కులో రూ 16 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ర్యాంప్, మెట్లు, చెరువు లో దిగడానికి మెట్లు అలాగే, పార్కిం గ్ స్థలంతో పాటు ఆర్చ్ వంటి ఇతర అభి వృద్ధి పనులను మంగళవారం స్థానిక కార్పొ రేటర్ క్యానం రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లాల్ వాణినగర్ కాలనీ అధ్యక్షుడు నరేష్, అసోసియేషన్ సభ్యులు ప్రేమ్ కుమార్, గోపాల్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు ఆనంద్ గౌళికర్, ఓం ప్రకాష్, సంతోష్, జగదీష్ చారి, సాయి సురేష్, గోపా ల్, ఉమాకాంత్, జీహెచఎంసీ ఏఈ నవీన్ కుమార్, సూపర్?వైజర్లు సాగర్, వెంకటేష్, హార్టికల్చర్ సూపర్వైజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర హోటల్స్‌కు ప్రతిష్టాత్మక "లెగసీ రెస్టారెంట్ చైన్" అవార్డు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నగరానికి చెందిన ప్రముఖ ఆహార సంస్థ 'శ్రీ రాఘవేంద్ర హోటల్స్' మరో అంతర్జాతీయ స్థాయి గుర్తింపును సాధించింది. నగరం లో నిర్వహించిన 'ఫ్రాంఛైజ్ ఇండియా – తెలంగాణ ఒ ఆంధ్రప్రదేశ్ ఎడిషన్ 2025'లో ఈ సంస్థకు "లెగసీ రెస్టారెంట్ చైన్" అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్?లో జరిగిన ఘనమైన వేడుకలో శ్రీ రాఘవేంద్ర కిచెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సోమ నందకిషోర్ గుప్త ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అమేయి మరాతే, క్రీమ్ స్టోన్ ఐస్ క్రీమ్ సీఈఓ శీతల్ పాటిల్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా కర్ణాటక, గుజరాత్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ మరియు మహారాష్ట్రలలో కలిపి మొత్తం 67 రెస్టారెంట్లతో ఈ సంస్థ విజయవంతంగా దూసుకుపోతోంది. గుర్తింపు: నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో శ్రీ రాఘవేంద్ర హోటల్స్ పాటిస్తున్న ప్రమాణాలను గుర్తించి ఫ్రాంఛైజీ ఇండియా ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా సోమ నందకిషోర్ గుప్త మాట్లాడుతూ ఈ అవార్డు మా సంస్థలోని ప్రతి ఉద్యోగి పడుతున్న కష్టానికి దక్కిన గుర్తింపు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఇటువంటి పురస్కారాలు మాకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తాయి అని ఆనందం వ్యక్తం చేశారు.

**IN THE COURT OF THE HON''BLE ADDL. JUNIOR CIVIL JUDGE: AT: MEDIPALLY**
O.S. NO. 16 OF 2026

Between:
Chinthapally Satya Durga and 2 Others ... Petitioners/Plaintiffs
And
1. The Mandal Revenue Officer (Thasildar), Medipally Mandal. Medchal-Malkajgiri district.
2. All concerned.
...Respondents/Defendants

NOTICE

The Plaintiffs have filed the above suit to declare them as the successors and legal heirs of Chinthapally Goutham, who expired on 02.07.2021. Person/s who have any claim or claims to be the successor or have any objections to grant of such relief may approach the above HON'BLE court either in person or through his/her/their Counsel on 17/03/2026 at 10.30 AM and file his/her/their objections with documentary evidence/proof or else the matter will be heard and decided accordingly.

//BY COURT ORDER//
**CHARVAKA LAW CHAMBERS**
**A.P.RAMU, A.P.PARAM JYOTHI**
Advocates
Office : 2-1-69/4, Raghavendra Nagar Near Uppal 'X' road Hyderabad, Telangana- 500039
CELL :: 9390098889.

**IN THE COURT OF THE HON''BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XII M.M, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR**
O.S.NO. 603 OF 2025

Between:
Sri Chakali Madhavi and others
....Plaintiff/Petitioner
AND
1. The Tahasildar, Shamshabad Mandal,
2. All concerned
...Defendants/Respondents

COURT NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiff to declaration of the legal heirs of the deceased Late Chakali Mallesh as lineal descendant, that the concerned authorities or people who are interested on the above claim in respect of suit schedule property, by this paper publication made against all concerned, if you have any objection the all of you appear before the HON'BLE Court on 20-02-2026 at 10:30 A.M. to answer the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter will decided on merits and passed the appropriate orders.

//BY ORDER OF THE HON''BLE COURT//
**G. RAJENDER**
Advocate
# Flat No.403, Medha Rejoice Apartment, Sarojini Block, R.K.Nagar, Attapur, Hyderbad, Cell: 9848339969

# 'నేతన్న' కళా వైభవం..

▸▸ 22 నుంచి 'స్పెషల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో'! ▸▸ ప్రారంభించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. 23 రాష్ట్రాల కళాకారుల భాగస్వామ్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్: చేనేత కళాకారుల నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించే లక్ష్యంతో హైదరాబాద్‌లో 'స్పెషల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో' ఏర్పాటుకు సర్వం సిద్ధమైంది. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వీవర్స్ సర్వీస్ సెంటర్ ఈ ప్రదర్శనను నిర్వహిస్తోంది. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో రీజినల్ హెడ్.. డాక్టర్ అరుణ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. పుగలెంతీ, టెక్నికల్ సుపరింటెండెంట్ పవన్ కుమార్ అందె ఈ ఎక్స్?పో వివరాలను వెల్లడించారు. ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల: అమీర్?పేటలోని కమ్మ సంఘం హాల్‌లో జనవరి 22 నుండి ఫిబ్రవరి 4 వరకు 14 రోజుల పాటు ఈ ఎక్స్?పో సాగనుంది. గురువారం జరిగే ప్రారంభోత్సవ వేడుకకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిస్ ఏషియా ఇంటర్నేషనల్ రష్మీ ఠాకూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రదర్శనను ప్రారంభిస్తారు. ఎక్స్?పో ప్రత్యేకతలు: కళాకారుల సంగమం .. దేశవ్యాప్తంగా సుమారు 23 రాష్ట్రాల నుండి ప్రభుత్వ గుర్తింపు పొందిన చేనేత కళాకారులు తమ ఉత్పత్తులతో ఇక్కడ కొలువుదీరనున్నారు. అవార్డు గ్రహీతల హస్తకళ... ఈ ప్రదర్శనలో నేషనల్ అవార్డు గ్రహీతలు, ప్రతిష్టాత్మక సంత్ కబీర్ అవార్డు గ్రహీతలు రూపొందించిన అరుదైన వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. మై హ్యాండ్లూమ్ – మై ప్రైడ్ నేతన్నల గౌరవార్థం ఈ నినాదంతో నిర్వహిస్తున్న ఈ ఎక్స్?పోలో నాణ్యమైన పట్టు, కాటన్ వస్త్రాలు నేరుగా ఉత్పత్తిదారుల నుండే లభిస్తాయి. ఈ ఎక్స్?పో ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. హస్తకళా ప్రియులు, నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేనేత రంగానికి అండగా నిలవాలని వారు కోరారు.

**IN THE COURT OF THE HON''BLE PRL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR**
O.S.NO. 608 OF 2025

Between:
Sri Chakali Lalitha and others
....Plaintiff/Petitioner
AND
I. The Tahasildar, Shamshabad Mandal,
2. All concerned
...Defendants/Respondents

COURT NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiff to declaration of the legal heirs of the deceased Late Balamma @ Balamani as lineal descendant, that the concerned authorities or people who are interested on the above claim in respect of suit schedule property by this paper publication made against all concerned, if you have any objection the all of you appear before the HON'BLE Court on 09-02 2026 at 10:30 A.M. to answer the, claim in the, above suit either persona]: or through an Advocate, otherwise the matter will decided on merits and passed the appropriate orders.

//BY ORDER OF THE HON'BLE COURT//
**G. RAJENDER**
Advocate
# Flat No.403, Medha Rejoice Apartment, Sarojini Block, R.K.Nagar, Attapur, Hyderbad, Cell: 9848339969

**IN THE COURT OF THE HON''BLE II ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR**
O.S.NO. 633 OF 2025

BETWEEN:
Sri. Chakali Balamma and others
....Plaintiff/ Petitioner
AND
1. The Tahasildar, Shamshabad Mandal,
2. All concerned
...Defendants/ Respondents

COURT NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiff to declaration of the legal heirs of the deceased Late Chakali Kamalamma as. lineal descendant, that the concerned authorities or people who are interested on the above claim in respect of suit schedule property, by this paper publication made against all concerned, if you have any objection the all of you appear before the Hon'ble Court on 02-02-2026 at 10:30 A.M. to answer the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter decided on merits and passed the appropriate orders.

//BY ORDER OF THE HON'BLE COURT//
**G. RAJENDER**
Advocate
# Flat No.403, Medha Rejoice Apartment, Sarojini Block, R.K.Nagar, Attapur, Hyderbad, Cell: 9848339969

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT ::AT RAJENDRANAGAR**
O.S.NO. 609 OF 2025

BETWEEN:
Kum. Chakali Bhavani and others
....Plaintiff/Petitioner
AND
1. The Tahasildar, Shamshabad Mandal,
2. All concerned
...Defendants/Respondents

COURT NOTICE

it is informed and notice that the above suit has been filed by the plaintiff to declaration of the legal heirs of the deceased Late Chakali Ramesh as lineal descendant, that the concerned authorities or people who are interested on the above claim in respect of suit schedule property, by this paper publication made against all concerned, if you have any objection the all of you appear before the HON'BLE Court on 09-02-2026 at 10:30 A.M. to answer the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter will decided on merits and passed the appropriate orders.

//BY ORDER OF THE HON'BLE COURT//
**G. RAJENDER**
Advocate
# Flat No.403, Medha Rejoice Apartment, Sarojini Block, R.K.Nagar, Attapur, Hyderbad, Cell: 9848339969

# ప్రజా సమస్యలే పరిష్కారంగా అభివృద్ధే లక్ష్యం

## ఖాజా నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ శ దొడ్ల వెంకటేష్ గౌడ్ జీహెచఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఖాజా నగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబంధించిన పలు పనులు పెండింగ్?లో ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, అలాగే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన శాంక్షన్లు ఇప్పించి అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కాలనీ వాసులు సూచించగా, కార్పొరేటర్ గారు సంబంధిత విద్యుత్ అధికారులను వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి, కాలనీలో అసంపూర్తిగా మిగిలిన పనులన్నింటినీ త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక మౌలిక వసతులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొంటూ, కాలనీ వాసుల సమిష్టి కృషితో ఖాజా నగర్?ను ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, గోపాల్, షౌకత్ అలీ మున్నా, కైసర్, ఖాజా, సుల్తాన్, ఫిరోజ్, ఎం.డి. గౌస్, ఎస్.కె. గౌస్, మెహబూబ్, నవాజ్, అక్బర్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్ . అలాగే జీహెచఎంసీ అధికారులు ఎ.ఈ. యుగంధర్ రెడ్డి, ఎస్.ఆర్.పి. నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎంటమాలజీ సూపర్వైజర్ డి. నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డితో పాటు సిబ్బంది, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ‘చిరు వ్యాపారస్థుల హక్కులను కాపాడాలి’



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చిరు వ్యాపారస్తుల జీవనోపాధి,క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వానికి విన్నవించేందుకు ఎన్టీఆర్ స్టేడియం వద్దగల ధర్నా చౌక్‌లో నాస్వీ సంస్థ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసారు.గత 25సంవత్సరాలుగా చిరువ్యాపారుల హక్కుల కోసం సంస్థ పోరాడుతుందని తెలిపారు.ఈసీ సభ్యుడు డి.లక్ష్మణ్, రంగా శాలివన్ సంస్థ తెలంగాణ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు జంగయ్య, వేణు,రమేశ్,నర్సింగ్, కుమార్ తదితరులు ఈ ధర్నా లో పాల్గొన్నారు.రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయిలోగ్రేవియన్స్ కమిటీ వెంటనే వేయాలని వారు కోరారు.జీహెచ్ఎంసీ కమిషినర్ అధ్యక్షతన టౌన్ వెండింగ్ కమిటీ వేయాలని కోరారు. టౌన్ వెండింగ్‌కమిటీలను ఎన్నికల ద్వారానే ఏర్పాటు చేయాలని వారు కోరారు. పోలీసులకు కూడా సరైన అవగాహన లేకుండా చిరువ్యాపారులను ఇబ్బందికి గురుచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

## నితిన్ నబీన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 20 : నితిన్ నబీన్ బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ఇంచార్జి చంద్ర శేఖర్ తివారీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పూర్వ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి నేతృత్వంలో బిజెపి మహిళా నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్టకు పాటుపడే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నాయకత్వం మారినా పార్టీ లక్ష్యం (దేశ సేవ, ప్రజా సేవ) మారదని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో అరుణ జ్యోతితో పాటు వివిధ రాష్ట్రాల బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



## వేణుగోపాల్ సేవలకు గుర్తింపు

### బాలాజీ నగర్ డివిజన్‌లో బీజేపీ బలోపేతానికి అంకితభావం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలాజీ నగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ (గోపి) జన్మదినాన్ని పురస్కరించుకొని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు వేణుగోపాల్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో వేణుగోపాల్ పోషిస్తున్న పాత్ర ప్రాధాన్యతతో కూడినదని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలాజీ నగర్ డివిజన్?లో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై పోరాటంలో ఆయన సేవలు ప్రశంసనీయమని అన్నారు. అనంతరం జనవరి 23న కేపీహెచ్బీలో నిర్వహించనున్న మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావలసిందిగా వేణుగోపాల్ రాజేశ్వరరావు ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో యువతకు నిరంతర స్ఫూర్తిగా నిలిచిన మహానీయుడు. అలాంటి విప్లవ నేత విగ్రహావిష్కరణ కేపీహెచ్బీలో జరగడం చారిత్రక ప్రాధాన్యత కలిగిన విషయం. పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గాలి అనిత, నాగేశ్వర్ గుప్తా, తాండూర్ సునీత తదితరులు పాల్గొని వేణుగోపాల్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ట్రాఫిక్ సిబ్బందికి గాగుల్స్ అందజేత



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్ మంగళవారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో గాగుల్స్ అందజేశారు. రోడ్లపై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కి కాలుష్యం, ఎండ నుంచి రక్షణ కోసం గాగుల్స్ అందజేశామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంత రావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్లు, ట్రాఫిక్ సబ్ ఇన్? స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా అడ్ హాక్ కమిటీ కో- కన్వీనర్‌గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు





నల్లకుంట, మేజర్ న్యూస్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశం హైదరాబాద్ రాంనగర్ లోని రాజ్ పంక్షన్ హాలులో అట్టహాసంగా జరిగింది. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎప్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు వి.రవికుమార్, కో-కన్వీనర్లు గా సీనియర్ జర్నలిస్టులు కట్టెల నర్సింగ్ రావు,వర్కాల కృష్ణ, పన్నెండు మంది సీనియర్ జర్నలిస్టులు నియమితులయ్యారు

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే గాంధీకి నాయి బ్రాహ్మణ సంఘం వినతి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోరుతూ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ నాయి సంఘం సభ్యుల విన్నపం మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్?ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ గౌడ్, రామరాజు, శేరిలింగంపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంఘం సభ్యులు సాయిలు ప్రెసిడెంట్, రవీందర్ జనరల్ సెక్రటరీ, పరుశురాం వైస్ ప్రెసిడెంట్ ,శేఖర్ ట్రెజరర్, మాణిక్ ప్రభు వైస్ చైర్మన్, భాస్కర్ గౌరవ అధ్యక్షులు, సాయి కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,సభ్యులు విజయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి 'ఇన్‌స్పైర్' విద్యా - వైజ్ఞానిక ప్రదర్శనకు వైష్ణవి పాఠశాల విద్యార్థిని ఎంపిక

**తక్కువ ఖర్చుతో రూపొందించిన కమ్యూనికేషన్ డివైస్‌కు జాతీయ గుర్తింపు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్?లోని వైష్ణవి పాఠశాల విద్యార్థిని నోహితి రూపొందించిన ప్రాజెక్టు లిలిజాతీయస్థాయి విద్యా--వైజ్ఞానిక ప్రదర్శన (INSPIRE)లిలికు ఎంపికైంది. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా విద్యా--వైజ్ఞానిక ప్రదర్శన ఇన్?చార్జి డి.ఎస్.ఓ శ్రీనివాస్ విద్యార్థినికి షీల్డ్, సర్టిఫికెట్ అందజేశారు. ముందుగా మేడ్చల్ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్?స్పైర్ విద్యా--వైజ్ఞానిక ప్రదర్శనలో నోహితి తన ప్రతిభను చాటుకుని రాష్ట్రస్థాయికి అర్హత సాధించింది. వైష్ణవి పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు పానిగ్రహి పర్యవేక్షణలో, తక్కువ ఖర్చుతో రూపొందించిన ఒక వినూత్న ప్రాజెక్టును ఆమె ప్రదర్శించింది. కాన్ఫరెన్స్ హాల్స్ వంటి పెద్ద ప్రాంగణాల్లో నెమ్మదిగా మాట్లాడినప్పటికీ, కేవలం లిలిసిగ్నల్స్ సహాయంతో స్పష్టమైన, అధిక శబ్దాన్ని అందించే 'లో కాస్ట్ మినియేచర్ కమ్యూనికేషన్ డివైస్'లిలిను రూపొందించడం ద్వారా నోహితి చూపరులను ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టు వినూత్నత, ప్రయోజనాత్మకతను గుర్తించిన న్యాయనిర్ణేతలు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ నెల జనవరి 7న కామారెడ్డి జిల్లా?లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నోహితి మరోసారి తన ప్రతిభను నిరూపించి, జాతీయస్థాయికి ఎంపికైంది. మేడ్చల్ జిల్లా నుంచి మొత్తం నాలుగు ప్రాజెక్టులు జాతీయస్థాయికి ఎంపిక కాగా, అందులో కుత్బుల్లాపూర్ మండలానికి చెందిన



వైష్ణవి పాఠశాల విద్యార్థి ప్రాజెక్టు ఒకటిగా నిలవడం గర్వకారణమని వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సి.హెచ్. నర్సింహులు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని నోహితి, ఆమెకు మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయుడు పానిగ్రహిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైష్ణవి గ్రూప్ అకాడమిక్ డైరెక్టర్ సాయిబాబా పాల్గొన్నారు.

# మౌలాలి డివిజన్ అభివృద్ధికి సహకరించండి

**కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. మంగళవారం ఆమె, మల్కాజిగిరి జోనల్ కమిషనర్? సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ ని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, మౌలాలి డివిజన్ కు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కొత్తగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఆయన దృష్టి కి తీసుకుని వెళ్లారు. తన వినతికి జోనల్ కమిషనర్ సాను కూలంగా స్పందించారని, మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారని కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ తెలిపారు.

# ఎంట్రీ ఫీజుపై భగ్గుమన్న అఖిలపక్ష పార్టీలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎగ్జిబిషన్ ఎంట్రీ ఫీజును రూ . 50 నుంచి రూ .20 తగ్గించాలని డిమాండ్ చేస్తూ ముజం జాహి మార్కెట్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.మంగళ వారం తెలంగాణ జన సమితి సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య మాస్ లైన్ కార్యదర్శి సదానందం న్యూడెమోక్రసీ నాయకురాలు అనురాధ లు మాట్లాడుతూ నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ ఏకపక్షంగా పెంచిన 50 రూపాయల చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సొసైటీ సభ్యులు ఫైమ్ పేరుతో వసూలు చేస్తున్న అదనపు రుసుమును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు కేంద్ర బిందువైన కన్వీనర్ కానీ కన్వీనర్ ప్రభా శంకర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్టాల్ హోల్డర్స్ కమిటీ కన్వీనర్ సయ్యద్ అబ్రార్, సభ్యులు షబ్బీర్ అలీ, నవాబ్ అలీ, సాయికుమార్, ఎగ్ బాల్, జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోపగాని శంకర్రావు, పల్లె వినయ్, నగర ప్రధాన కార్యదర్శి రామచందర్, నాయకులు సురేష్ ,పాషా, జహురుద్దీన్, కన్నయ్య బాబన్న భూషణం జస్వంత్ రసూల్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేరణతో అద్భుత డిజైన్లు

**ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ ప్రభాత్ కుమార్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రకృతి, భౌతికశాస్త్రం నుంచి ప్రేరణ పొందిన ఆప్టిమై జేషన్ సూత్రాలు తక్కువ ఖర్చుతో కూడుకున్న, సమర్థవంత మైన నిర్మాణ డిజైన్లకు దారితీ స్తాయని ఐఐటీ హైదరా బాదులోని మెకా నికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాత్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో'టోపాలజీ ఆప్టిమైజేషన్: సిద్ధాంత, ఆచరణ' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.ఇంజనీరింగ్ డిజైన్, దాని సైద్ధాంతిక పునాదులు, ఆచరణాత్మక ఔచిత్యాన్ని డాక్టర్ ప్రభాత్ వివరించారు. ఏరోస్పేస్, ఆటోమోటివ్ ఇంజనీరింగ్ లో వాస్తవ-ప్రపంచ వినియోగాన్ని కూడా ప్రస్తావించడంతో పాటు, తగ్గిన పదార్థ వినియోగం, తక్కువ కార్యాచరణ ఖర్చులు, మెరుగైన సౌందర్యం అవసరమన్నారు. ప్రఖ్యాత ఇంజనీర్ రాబర్ట్ లె రికోలైస్ ను ఉటంకిస్తూ, 'నిర్మాణ కళ అనేది రంధ్రాలను ఎక్కడ పెట్టాలో తెలుసుండాలని' డాక్టర్ ప్రభాత్ వ్యాఖ్యానించారు. ఇది నిర్మాణ పనితీరులో మెటీరియల్ లేఅవుట్, కనెక్టివిటీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుందని చెప్పారు. కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వడాల అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నికుల్ జాని వందన సమర్పణ చేశారు.

# హస్తినాపురం డివిజన్‌లో పర్యటించిన జోనల్ కమిషనర్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ లో మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటించారు. డివిజన్ పరిధిలోని దేవకమ్మ తోట సమీపంలో గల జిహెచచవతీతీచంసి కి చెందిన ప్రభుత్వ భూమిలో నూతనంగా ఏర్పడిన హస్తినాపురం డివిజన్ మరియు బైరా మల్ గూడా డివిజన్ వార్డ్ కార్యాలయాలతో పాటు ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసి భవనాలు నిర్మించనున్నట్లు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. మంగళవారం స్థానిక కార్పొరేటర్ తో కలిసి 3000 గజాల ప్రభుత్వ భూమిని పరిశీలించి రెండు వార్డు కార్యాలయాలతో పాటు ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం నిర్మించుటకు అనువైన ప్రాంతంగా గుర్తించినట్లు తెలిపారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపినట్లు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసి మల్లికార్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్, సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, యాదయ్య, నరసింహ, సతీష్ గౌడ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్సీ సంచిత్ గంగ్వార్‌ని కలిసిన కార్పొరేటర్ కొత్తపల్లి మీనా



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి జోనల్ కమిషనర్?గా బాధ్యతలు చేపట్టిన సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ ని మంగళవారం నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె, నేరేడ్?మెట్ డివిజన్ కు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. నేరేడ్?మెట్, యాప్రాల్ పరిధిలో కొత్తగా రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలని ప్రతిపాదనలు అందజేశారు. ముఖ్యంగా కొన్ని కాలనీలకు తక్షణమే రోడ్లు అవసర మని కోరారు. నేరేడ్?మెట్ చౌరస్తా వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ?కు గత కొన్ని నెలలుగా ఆప రేషన్ అండ్ మెయింటెనెన్స్ లేదని, వెంటనే మెయింటెనెన్స్ ఏజెన్సీకి అప్పగించి, లిఫ్ట్?ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె కోరారు. యాప్రాల్?లోని రామ హౌసింగ్ సొసైటీ వాసులు డ్రైనేజీ, రోడ్డు సమస్యలపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు వినతి పత్రం ఇవ్వగా, దీనికి స్పందనగా ఆయన రోడ్ల పనులకు నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరారని తెలిపారు.

ఈ అన్ని అంశాలపై జోనల్ కమిషనర్ సాను కూలంగా స్పందించారు. తన పరిధిలో ఉన్న అన్ని సమస్యలను పరిశీలించి తగిన చర్య లు తీసుకుంటానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకు డు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ పీఏ రాజు, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, శ్యామ్, అకారం సాయి,ఉత్తమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 'స్వచ్ఛ భారత్' ప్రతిజ్ఞ



హైదరాబాద్, మేజర్ న్యూస్: నగరంలో పరిశు భ్రతను పెంపొందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ (డిస్ట్రిక్ట్ 320 డి) 2025-2026 సంవత్సరానికి గాను ప్రత్యేక నియమావళిని విడుదల చేసింది. నేను మారుతాను... మన నగరం మారుతుంది" అనే నినాదంతో రూపొందించిన ఈ పోస్టర్?ను లయన్స్ క్లబ్ ప్రముఖులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ ఏ. అమర్నాథ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారితో లయన్ డాక్టర్ బి. విజయ్ రంగ (జిల్లా కార్యదర్శి), లయన్ అన్నెం కోటి రెడ్డి (జిల్లా ఛైర్మన్, పర్యావరణ పరిరక్షణ), లయన్ డాక్టర్ ఎమ్. విజయ లక్ష్మి (డిస్ట్రిక్ట్ గవర్నర్-×), లయన్ నరసింహ రాజు (డిస్ట్రిక్ట్ గవర్నర్-××) కార్యక్రమంలో లయన్ ప్రవీణ్, లయన్ అమరేందర్ రెడ్డి, లయన్ పుల్లారెడ్డి, లయన్ శ్రీధర్, లయన్ డాక్టర్ పి. ప్రఫుల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీసుకున్న నిర్ణయాలు (ప్రతిజ్ఞలు): నగరవాసులలో బాధ్యతను పెంచేందుకు 18 రకాల స్వచ్ఛతా నియమాలను ఈ సందర్భంగా ప్రకటించారు: రహదారులపై ఉమ్మివేయరాదని, బహిరంగ మూత్రవిసర్జన చేయరాదని నిర్ణయించారు. ప్లాస్టిక్ సంచుల వినియోగం తగ్గించి, కేవలం జ్యూట్ లేదా బట్ట సంచులను మాత్రమే వాడాలని పిలుపునిచ్చారు. చెత్తను తడి-పొడి చెత్తగా వేరు చేసి పారవేయాలని సూచించారు. నీరు మరియు విద్యుత్తును వృథా చేయకుండా పొదుపుగా వాడాలని ప్రతిజ్ఞ చేశారు. ఒక చెట్టు నరికితే, పర్యావరణ సమతుల్యం కోసం పది చెట్లు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి సైకిల్ లేదా పబ్లిక్ ట్రాన్స్?పోర్ట్ వాడకాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. నగర శుభ్రత మన చేతుల్లోనే ఉంది - ప్రతి ఒక్కరూ భాగస్వాములు" అని లయన్ అమర్నాథ్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ తీసుకుంటున్న ఈ చర్యలను పలువురు అభినందించారు.

# లులు మాల్‌కు 'ఫుడ్ కోర్ట్ ఆఫ్ ద ఇయర్' అవార్డు

## 22 నుంచి రిపబ్లిక్ డే సేల్‌కు శ్రీకారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్?లోని ప్రతిష్ఠాత్మక లులు మాల్ మరో అరుదైన గౌరవాన్ని తన ఖాతాలో వేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో 'ఫుడ్ కోర్ట్ ఆఫ్ ద ఇయర్' అవార్డును గెలుచుకుని తన ఆధిక్యతను మరోసారి నిరూపించింది. హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్ వేదికగా జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో లులు మాల్ రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, మాల్ మేనేజ్?మెంట్ ప్రతినిధి ఎజిల్ అరసన్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లులు మాల్ హైదరాబాద్ నగర ప్రజలకు వరల్డ్ క్లాస్ షాపింగ్, డైనింగ్, ఎంటర్?టైన్?మెంట్ అనుభూతిని అందిస్తోందని తెలిపారు. అన్ని వయసుల వారు కుటుంబ సమేతంగా వచ్చి సమయం గడిపేందుకు లులు మాల్ ఒక కేరాఫ్ అడ్రస్?గా నిలిచిందన్నారు. ముఖ్యంగా మాల్?లోని ఫుడ్ కోర్ట్ ప్రత్యేక ఆకర్షణగా మారిందని, విభిన్న రుచులు, అంతర్జాతీయ--దేశీయ ఆహార పదార్థాలు ఒకే చోట లభిస్తాయని పేర్కొన్నారు. పరిశుభ్రత, నాణ్యత, కస్టమర్ సంతృప్తినే ప్రధాన లక్ష్యంగా సేవలు అందిస్తున్నందుకే ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించిందని వారు తెలిపారు. ఈ అవార్డు సాధనలో కస్టమర్లు, బ్రాండ్లు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**రిపబ్లిక్ డే సేల్ వివరాలు..** ఇదిలా ఉండగా, లులు హైపర్ మార్కెట్?లో ఈ నెల 22 నుంచి 26 వరకు రిపబ్లిక్ డే సేల్ నిర్వహిస్తున్నట్లు డీజీఎం విశాల్ కుమార్ తెలిపారు. లులు హైపర్ మార్కెట్, ఫ్యాషన్ స్టోర్, కనెక్ట్ (ఎలక్ట్రానిక్స్) విభాగాల్లోని 10,000కు పైగా ఉత్పత్తులపై 50 శాతం వరకు డిస్కౌంట్ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన లులు ఆన్ సేల్?ను వినియోగించుకోలేని కస్టమర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు, లులు ఫ్యాషన్ స్టోర్?లో ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ ఈ నెల 26 వరకు కొనసాగుతుందని, బ్రాండెడ్ దుస్తులపై భారీ తగ్గింపులు లభిస్తాయని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలలోపే చేనేత కార్మికుల రుణమాఫీ విడుదల చేయాలి

## చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమున్సిపల్ ఎన్నికల నోటిఫికేసన్ లోపు చేనేత కార్మికుల రుణ మాఫీ విడుదల చేయాలని చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని కోరార. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 6, 784 మంది లబ్ది దారులు ఉండగా కార్మికుల పోరాట ఫలితంగా ప్రభుత్వం 33 కోట్ల రూపాయలు విడుదల చేసిందని, మిగిలిన 16 కోట్ల 27 లక్షలు రూపాయలను మంజూరు జి.ఓ ఇచ్చారన్నారు. వెంటనే ఆర్థిక శాఖ నుండి నిధులు విడుదల చేసి వచ్చే మున్సిపాలిటి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు బ్యాంక్‌ల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. కేవలం 48 కోట్ల రూపాయలను రుణమాఫి చేయడానికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ని నెరవేర్చుకోవడానికి కూడా ఏడాదిన్నర సమయం పట్టిందని, అది కూడా ఎన్నికల తాయిలాలు లాగా విడుదల చేయడం సిగ్గుగా ఉందన్నారు. ఆయా జిల్లాల జౌళి శాఖ అధికారులు బ్యాంకర్ల తో మాట్లాడి లబ్ది దారులకు వడ్డీ మాఫీ సమాచారం తెలియజేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ లోన్ రుణమాఫి కూడా చేసి కొత్త లోన్‌లు మంజూరు




చేసి చేనేత సహకార సంఘాలను పునరుద్ధరణ చేయాలని చెరుపల్లి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి నరహరి, శ్రీశైలం, పెంటయ్య, శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే నా ధ్యేయం : నాయినేని చంద్రకాంత్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్?లో ప్రజా సమస్యలపై నాయినేని చంద్రకాంత్ రావు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. మంగళవారం రామకృష్ణ నగర్, ఆర్పీ కాలనీల్లో కమిటీ పెద్దలతో కలిసి పలు వీధులలో పాదయాత్ర చేసి, స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నాయినేని చంద్రకాంత్ రావు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. గుర్తించిన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కారం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి , రామకృష్ణ నగర్ ప్రెసిడెంట్ మధు , ఆర్?పీ కాలనీ జనరల్ సెక్రటరీ అల్వాలా భాస్కర్ , రామ కృష్ణ నగర్ జనరల్ సెక్రటరీ మధు , కంటెస్టెడ్ ప్రెసిడెంట్ యూసుఫ్ , కచ్చిగళ్ల రమేష్, దుర్గారావు, యాదగిరి, భూషి, యం. హనుమంతు, మందుల నాగ రాజు, రవీందర్, రాధాబాయి, లక్ష్మి, కవిత, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రత్యర్థులను అక్రమ కేసులతో వేధించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం సతీష్

- ఫోన్ ట్రాపింగ్ కేసు విచారణకు నిరసన
- హరీష్ రావుకు మద్దతుగా కూకట్‌పల్లిలో బిఆర్ఎస్ ఆందోళన

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో, బిఆరచవతీతీచస్ పార్టీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై నమోదైన ఫోన్ ట్రాపింగ్ అక్రమ కేసు విచారణను వ్యతిరేకిస్తూ బిఆరచవతీతీచస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరీష్ రావు పై నమోదైన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని ఆరోపించారు. ప్రజా ఉద్యమాలతో ఎదిగిన నాయకుడిపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నాలు సహించబోమని వారు హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా జరుగుతున్న చర్యలను బిఆరచవతీతీచస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులను అక్రమ కేసులతో వేధించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో



సాయి శ్రీనివాస్, రమేష్ రావు, శ్యామల రాజు, రాజేష్, పాతూరి గోపి, బొట్టు విష్ణు, జగదీష్ గౌడ్, మాధవరం రవీందర్ రావు బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనుమాన భూతం.. భార్య హతం

## కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్న బోరబండ పోలీసులు



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. అనుమానం భూతంతో మహిళ దారుణ హత్యకు గురైన ఘటన బోరబండ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు రహ్మతనగర్ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో నివాసం అంటున్న దంపతులు రొడ్డె ఆంజనేయులు భార సరస్వతిపై అనుమానంతో తరుచూ గొడవలు పడెవారు. భర్త వేదిపులు తట్టుకోలేక కొద్ది రోజుల క్రితం సరస్వతి కాగర్‌కర్నూల్‌లోని తన పుట్టింటికి వెళ్ళిపోయింది. ఈ నెల 17న మంచిగా చూసుకుంటానని నమ్మబలికి భార్యను ఇంటికి తీసుకవచ్చిన ఆంజనేయులు సోమవారం రాత్రి 12 గంటలకు రోకలి బండతో మోది హత్య చేశాడు. స్థానికులు డాయిల్ 100కు సమాచారం ఇవ్వడంతో బోరబండ పోలీసులు ఘటన స్థాలానికి చేరుకొని కేసు నమోదు చేసిన అనంతరం మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు తరలించి క్లూస్‌టీం సహాకారంతో విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# బిసిల ఓట్లు బిసి అభ్యర్థులకే వేసుకుందాం

## 42 శాతం రిజర్వేషన్ హామీ ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదాం

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన హామీని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, అందుకోసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిసిలు తమ ఓట్లు తామే వేసుకోవాలని పార్టీ ఏదైనా బిసి అభ్యర్దులనే గెలిపించుకోవాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. తెలంగాణలో ఉన్న బిసిలు, ముఖ్యంగా విశ్వకర్మలు మున్సిపల్ ఎన్నికల్లో బలం ఉన్న చోట పోటీ చేయాలన్నారు. బిసి సంఘాలు, కుల సంఘాలు ఏకమైన మున్సిపల్ ఎన్నికల్లో బిసి అభ్యర్దుల గెలుపుకు కృషి చేయాలని తద్వారా బడుగుల రాజ్యాధికారం కోసం ముందుకు సాగాలని ఈ సందర్భంగా జగన్నాదం కోరారు.

# తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథిగా హెల్త్ మినిస్టర్‌కు ఆహ్వానం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: 2026 ఏప్రిల్ 11, 12 న గాంధీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో జరగబోయే తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ స్టేట్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యఅతిథిగా హెల్త్ మినిస్టర్‌ను సవినయంగా ఆహ్వానించిన గాంధీ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగ అధిపతి డాక్టర్ కృపాల్ సింగ్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సందీప్, డాక్టర్ సూరజ్, డాక్టర్ లక్ష్మీకాంత్, హెల్త్ మినిస్టర్ గారు సానుకూలంగా స్పందించి వారి కాన్సెంట్ ఇచ్చారు.

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ త్రిశక్తి దేవాలయం 12వ వార్షికోత్సవ వేడుకలు

## హాజరై ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి హరిహరపురం కాలనీలోని శ్రీశ్రీశ్రీ త్రిశక్తి దేవాలయం 12వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# లింగోజిగూడ డివిజన్‌లో పర్యటించిన ఎల్‌బీనగర్ జెసి హేమంత్ కేశవ్ పటేల్





కర్మ న్ ఘాట్, మేజర్ న్యూస్ :సరూర్నగర్ చెరువు బండ్ అభివృద్ధి కార్యక్రమాన్ని జిహెచచవతీతీచంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ జిహెచచవతీతీచంసి కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి , గ్రీన్ పార్క్ కాలనీ నివాసితులతో కలిసి మంగళవారం పరిశీలించారు. గ్రీన్ పార్క్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి మేరకు కార్పొరేటర్ ఎల్?బీనగర్ జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గ్రీన్ పార్క్ కాలనీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ నెంబర్ 17లో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను సరూర్నగర్ చెరువు నీటి మట్టాలను పరిగణలోకి తీసుకొని చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అవసరమైతే సంప్ ఏర్పాటు చేసి మోటార్ల ద్వారా నీటిని పంపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రీన్ పార్క్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. జగన్ రెడ్డి , కాలనీ ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని, నూతన సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని చేసిన విజ్ఞప్తిపై, జోనల్ కమిషనర్ ఫిబ్రవరి 5 లోపు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే, చెరువు బ్యూటిఫికేషన్ తో పాటు సరూర్నగర్ కట్టపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని జోనల్ కమిషనర్ గారు తెలిపారు. గ్రీన్ పార్క్ కాలనీ నూతన బాక్స్ డ్రైనేజీ వ్యవస్థ క్రమబద్ధీకరణలో భాగంగా, మెగా ఫంక్షన్ హాల్ ముందు భాగం నుంచి ఎస్ ఎన్ డి పి నాలా మళ్లింపుకు గతంలో మంజూరైన రూ.1 కోటి 75 లక్షల పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. అదేవిధంగా రోడ్ నెంబర్ 3, రోడ్ నెంబర్ 8 (ఈస్ట్ సైడ్) నూతన సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్ ఎన్ డి పి నాలలో అడ్డంగా ఉన్న మంచినీటి పైపులైన్లను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రీన్ పార్క్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధికారులను కోరింది.ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రీన్ పార్క్ కాలనీ అభివృద్ధికి సహకరించిన కార్పొరేటర్ , జోనల్ కమిషనర్ , డిప్యూటీ కమిషనర్ , ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ కమిషనర్ మల్లికార్జున్ , ఈ ఈ కార్తీక్ , టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రతాప్ , డిఈ రవిచంద్ర , ఏ ఈ సురేష్ కుమార్ , వర్క్ ఇన్స్పెక్టర్ రాకేష్ మరియు కాలనీ కార్యదర్శి కె. మహిపాల్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి, దేవాలయ వైస్ చైర్మన్ వి. బాల్ రెడ్డి, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి, అంజయ్య గౌడ్, లింగరాజు, ఈ. వెంకట్ రెడ్డి, జి. వెంకట్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామయ్య, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెల జీతంలో 40 శాతం నిరుపేద విద్యార్థుల కోసం

- భావితరాల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి
- ఎందరికో విద్యాదానం మరెందరికో స్ఫూర్తి నర్వ పవన్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : నిత్యం దోచుకుని దాచుకునే సమాజంలో మనం జీవిస్తున్నాం. “నేను, నా కుటుంబం బాగుంటే చాలు” అన్న స్వార్థ ధోరణి రోజురోజుకు పెరుగుతోంది. సంపాదన సరిపోవడం లేదన్న పేరుతో కొందరు అక్రమ మార్గాలు ఎంచుకుంటే, మరికొందరు తమ ఉద్యోగాల్లోనే అవినీతికి పాల్పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమాజం గురించి, ముఖ్యంగా నిరుపేదల భవిష్యత్తు గురించి ఆలోచించే వారు కనిపించడం అరుదు. అయితే ఈ ప్రవాహానికి భిన్నంగా నిలుస్తున్నాడు ఓ యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. నెల జీతంలో 40 శాతం వరకు నిరుపేద విద్యార్థుల విద్య కోసం ఖర్చు చేస్తూ, సమాజానికి తానేం చేయగలనన్న ఆలోచనను కార్యరూపంలోకి తెస్తున్నాడు. అతడే కూకట్‌పల్లి నియోజకవర్గం, కెపిహెచ్‌బి కాలనీలో నివసించే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నర్వ పవన్.ఉపాధ్యాయుల కొరతే లక్ష్యంగా సేవకు శ్రీకారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కారణంగా పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని గమనించిన నర్వ పవన్, ఈ సమస్యను తానే స్వయంగా అధ్యయనం చేశారు. తన డివిజన్‌తో పాటు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు.

కొన్ని పాఠశాలల్లో ఒకరిద్దరు ఉపాధ్యాయులతోనే మొత్తం బోధన సాగుతుండటం, మరికొన్ని చోట్ల ఉపాధ్యాయులే లేకపోవడం ఆయనను తీవ్రంగా కలచివేసింది. దీంతో తన సొంత ఖర్చులతో విద్యా వాలంటీర్లను నియమించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

**ఉపాధ్యాయుల కొరితే లక్ష్యంగా... సేవకు శ్రీకారం ..** ప్రస్తుతం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూడు ప్రభుత్వ పాఠశాలలకు విద్యా వాలంటీర్లను నియమించి, గత రెండు సంవత్సరాలుగా ప్రతినెలా జీతాలు చెల్లిస్తూ విద్యాబోధన కొనసాగిస్తున్నారు. ఇది కేవలం తాత్కాలిక సహాయం కాదు నిరంతర సేవ. అంతేకాదు, పాఠశాలల్లో వాటర్ ఫిల్టర్ల మరమ్మతులు, మరుగుదొడ్ల మరమ్మతులు, త్రాగునీటి



సౌకర్యం మెరుగుదల కోసం కూడా తన వంతు సహాయం అందిస్తున్నారు.

**పేద విద్యార్థుల కోసం ఉచిత ట్యూషన్లు ...** పాఠశాల ముగిసిన తర్వాత ట్యూషన్ ఫీజులు చెల్లించలేని నిరుపేద విద్యార్థుల కోసం గత రెండు సంవత్సరాలుగా ఉచిత ట్యూషన్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి, తన ఖర్చులతోనే విద్యాబోధన చేయిస్తున్నారు. ఇది పేద విద్యార్థులకు ఓ వెలుగురేఖగా మారింది.

**చిత్రలేఖనం పోటీలతో చిన్నారుల్లో సృజనాత్మకత..** విద్య మాత్రమే కాదు సృజనాత్మకత కూడా అవసరం అన్న ఆలోచనతో, కెపిహెచ్‌బి కాలనీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నారు. చిన్నారుల్లో ఆలోచన శక్తి, సృజనాత్మకత పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. **క్రీడలకు పెద్దపీట క్రికెట్,**



**వాలీబాల్ టోర్నమెంట్లు ...**విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తి నింపాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాలుగా క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నారు.

గత సంవత్సరం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో 25 టీమ్స్, వాలీబాల్ టోర్నమెంట్‌లో 30 టీమ్స్ పాల్గొనడం విశేషం. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తూ యువతను మరింత ఉత్సాహపరుస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ, సాక్స్, క్రీడా సామాగ్రి ..** కెపిహెచ్‌బి కాలనీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన సొంత ఖర్చులతో షూ, సాక్స్ పంపిణీ చేస్తున్నారు. అలాగే మూడవ ఫేస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేసి క్రీడలపై ఆసక్తి పెంచుతున్నారు. స్ఫూర్తిగా నిలుస్తున్న నర్వ పవన్ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల మధ్య పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు వచ్చిన నర్వ పవన్ వంటి సమాజ సేవకులు నిజంగా అభినందనీయం. ఇలాంటి వారు మరింతమంది ముందుకు వస్తే, ఈరోజు కష్టాల్లో ఉన్న విద్యార్థులే రేపటి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. తన సంపాదనలో ఎంత దాచుకోవాలనే ఆలోచన కాకుండా

సమాజానికి తానేం ఇవ్వగలననే ఆలోచనతో ముందుకు సాగుతున్న నర్వ పవన్ నిజంగా భావితరాలకు ఓ మార్గదర్శి.

# అబిడ్స్ స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా కె .పరుశురాం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అబిడ్స్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా కె . పరశురాం సోమవారం విధుల్లో చేరారు. రెండు రోజుల క్రితం జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ ఇమాన్యుల్ బదిలీ పై సైబర్ క్రైమ్ విభాగానికి వెళ్లారు. వారి స్థానంలో గతంలో మహంకాళి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన పరుశురాం అబిడ్స్ స్టేషన్ కు ఇన్స్పెక్టర్ గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే ఎటువంటి వారికైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వీటిని సేవించిన, అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల చెలరేగుతున్న సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్టేషన్ పరిధిలో వ్యాపార సముదాయాలు ఎక్కువగా ఉన్నందున సీసీ కెమెరా లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకుంటే నేరాలు, దొంగతనాలను అరికట్టేందుకు హెచ్చరికగా ఉంటుందని తెలిపారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కనువిందు చేసిన కంట్రీక్లబ్ డార్లింగ్స్ డే ఔట్ 2026 ఫ్యాషన్ షో




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ బేగంపేట కంట్రీక్లబ్‌లో మంగళవారం జరిగిన డార్లింగ్స్ – డే ఔట్ ప్రి ఈవెంట్ ఫ్యాషన్ షో అదిరింది . కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13 న జరుపుకునే ఆసియాస్ బిగ్గెస్ట్ డార్లింగ్స్ డే ఔట్ –2026 లో భాగంగా ఇక్కడి కంట్రీక్లబ్ ఆవరణలో కంట్రీక్లబ్ గ్రూఫ్ చైర్మన్ వై.రాజీవ్ రెడ్డి డార్లింగ్స్ – డే ఔట్ అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు ‘చలో పట్టాయా’ వీఐపీ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ కార్డును కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టాయ థీమ్‌తో సాగిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. అందాల ముద్దుగుమ్మలు ఇండో–వెస్ట్రన్, పార్టీ వేర్ కలెక్షన్స్‌లో వయ్యారాల నడకలతో యలొలికించారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ కంట్రీ క్లబ్ ఫిబ్రవరి 13 న హైదరాబాద్‌తో పాటు ముంబై, పుణె, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, సూరత్, కొల్హాపూర్ నగరాల్లో ఈ వేడుక జరగనున్నాయని తెలిపారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందించేందుకు అనువైన వినోద కార్యక్రమాలు ఇందులో భాగంగా ఉంటాయని చెప్పారు. ఫ్యాషన్ షో, డి.జే మ్యూజిక్ వంటి విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇక నూతన సంవత్సర కానుకగా ‘చలో పట్టాయా’ వీఐపీ ఇంటర్నేషనల్ మెంబర్‌షిప్ ‾ కార్డును ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఈ మెంబర్‌షిప్ ద్వారా పట్టాయాలో రెండు రాత్రులు, మూడు రోజుల ఉచిత వసతితో పాటు అంతర్జాతీయ స్థాయి విలాసవంతమైన సదుపాయాలు లభిస్తాయని వివరించారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణఉద్యమ కళాకారుల పోరుదీక్ష కార్యక్రమం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద జరిగింది. కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అర్హులైన కళాకారులకు తెలంగాణసాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని కళాకారులు కోరారు.వృద్ధాప్యపు పింఛను 10వేలు ఇవ్వాలని కోరారు.250గజాల ఇంటి స్థలాన్ని నిరుపేద కళాకారులకు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.ఎంపీ ఆర్.కృష్ణయ్య, అరుణోదయ సాంస్కృతిక సంస్థ ప్రజాగాయని విమలక్క, జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ నేత, తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణప్రభుత్వం భాషా సాంస్కృతిక,పర్యాటక శాఖల సలహాదారులు దరువు అంజన్న, ఉద్యమకళాకారులకు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు దరవు అంజన్న ,ప్రవీణ్‌కుమార్ కళాకారుల సంఘం ఉపాధ్యక్షుడు ,వెంకన్న, కిరణ్, , తాడూరి శ్రీకాంత్ , వాణి శ్రీకాంత్‌రాజు, చుక్కా రామనర్సయ్య,మోహన్‌బైరాగి ,నల్లమల్ల శ్రీనివాస్ ,రమా, పుష్పలత, ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి : కల్వకుంట్ల కవిత

- జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు
- జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది
- జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి



ఉప్పల్, జనవరి 20(సూర్య మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ యువత రాజకీయాలకు రావాలని, రాజకీయాల్లోకి వచ్చే ప్రతి యువతకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందని ప్రజలకు మేలు చేయాలన తపన అందరికీ ఉండదని, రాజకీయాల్లో ప్రత్యర్థులను తట్టుకొని నిలబడడం చాలా అవసరమని,,జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని జర్నలిస్టు సమాజానికి మార్గదర్శకులు గా ఉండాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల అందించాలని, వాస్తవాలను ధైర్యంగా పత్రికల్లో రాసే జర్నలిస్టులు చాలా తక్కువగా ఉంటారని, అవినీతి అక్రమాల పట్ల గలాన్ని గట్టిగా వినిపించి ప్రశ్నించే తత్వం ఒక జర్నలిస్టు లకే ఉంటుందని జర్నలిస్టు సోదరుడు కీర్తి సంతోష్ రాజ్ కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు శ్రీవాణి,రంగు శేఖర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఖానామెట్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.6 లక్షల ఎస్డీఎఫ్ నిధుల ప్రతిపాదనలు : ఎమ్మెల్యే గాంధీ

మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్?లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గాను రూ. 6,00,000/- (ఆరు లక్షల రూపాయలు) అంచనా వ్యయంతో ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా నిర్మాణం చేపట్టేందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి ప్రతిపాదన పత్రాలను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పాఠశాల సిబ్బంది విజ్ఞప్తి మేరకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ నిధుల నుండి రూ.6 లక్షలు మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు.అదే విధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పాఠశాలలకు సంబంధించిన ఏ చిన్న



సమస్య తన దృష్టికి వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. మాదాపూర్ డివిజన్?తో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, రాంచందర్, కావూరి అనిల్, ప్రధా నోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయులు అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల స్టంట్‌లో భాగంగానే బీజేపీ రాజకీయాలు

## ఫతేనగర్ అభివృద్ధిని విస్మరించి దిష్టిబొమ్మ దహనాలు : భిక్షపతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫతేనగర్ డివిజన్?లో నిన్న బీజేపీ నాయకులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేయడం రాజకీయ అజ్ఞానానికి పరాకాష్ట అని ఫతేనగర్ డివిజన్ టిఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు కంచి బిక్షపతి తీవ్రంగా విమర్శించారు. ఇది ప్రజా సమస్యలపై పోరాటం కాదని, కేవలం ఎన్నికల స్టంట్?లో భాగంగానే చేపట్టిన కుటిల రాజకీయ చర్యగా ఆయన అభివర్ణించారు. గత పదేళ్లుగా బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలో, కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్?లో వ్యవస్థబద్ధమైన అభివృద్ధి ప్రణాళికతో పనులు చేపట్టామని బిక్షపతి తెలిపారు. మూడు ఫీట్ల గల్లీల నుంచి నలభై ఫీట్ల ప్రధాన రోడ్ల వరకు భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైప్?లైన్లు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక వసతులు రాబోయే 30 సంవత్సరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ఈరోజు ఫతేనగర్ పరిస్థితి, పదేళ్ల క్రితం పరిస్థితిని పోల్చుకుంటే డివిజన్ ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలే చెబుతున్నారని ఆయన అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో ప్రాంతంలో రెంటల్ వాల్యూ పెరిగి, నూతన భవనాలు నిర్మితమవుతూ, డివిజన్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి సమయంలో బీజేపీ నాయకులు అభివృద్ధిని పక్కనపెట్టి దిష్టిబొమ్మ దహనాలకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. బీజేపీ నాయకుడు కంచి మహేందర్ విషయాన్ని ప్రస్తావించిన బిక్షపతి, “కంచి కుటుంబ సభ్యుల స్మశానవాటిక అభివృద్ధి చేయమని కోరగానే, జీహెచచవతీతీచంసి నిధుల ద్వారా రూ. కోటి వ్యయంతో స్మశానవాటిక అభివృద్ధి చేశాం. కార్పొరేటర్?ను అడిగిన వెంటనే నిధులు కేటాయించి పనులు పూర్తి చేశాం. గతంలో ఆ స్మశానవాటిక ఎలా ఉండేదో, ఈరోజు ఎలా ఉందో కంచి మహేందర్ గారే వెళ్లి కళ్లారా చూసుకోవాలి” అని వ్యాఖ్యానించారు. అదేవిధంగా పైప్?లైన్ రోడ్డులో 900 డ్రైనేజీ లైన్, 50 ఫీట్ల సీసీ రోడ్లు దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించామని తెలిపారు. కంచి మహేందర్ ఉదయం లేచిన దగ్గర నుంచి బయట అడుగు పెట్టే వరకు ఉపయోగిస్తున్న అన్ని మౌలిక సదుపాయాలు బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేసినవేనని గుర్తించుకోవాలని ఆయన సూచించారు. కులాలకు, మతాలకు అతీతంగా కాలనీలు, బస్తీలు, స్మశానవాటికలు అన్నింటినీ సమానంగా అభివృద్ధి చేసిన చరిత్ర ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గారిదేనని బిక్షపతి స్పష్టం చేశారు. పదేళ్ల పాటు ప్రజల్లో ఉండి, ప్రజలతో మమేకమై అభివృద్ధి చేసిన కార్పొరేటర్?పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, దిష్టిబొమ్మ దహనాలకు పాల్పడితే ముమ్ముందు తీసుకునే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## స్వరమాధురి!

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః స్వరమాధురి సాహితీసాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకురాలు సాయిపావని గాయని ఆధ్వర్యంలో మహానటుడు ఎన్టీఆర్ 30 వర్ధంతిని నిర్వహించారు. త్యాగరాయగానసభలో ఈ సందర్భంగా సినీ సంగీత విభావరిని నిర్వహించారు.పుణ్యభూమి నా దేశం నమో నమామి, ధన్యభూమి నా దేశం సదా స్మరామి-శీర్షికన పాటల విభావరి జరిగింది. వెంకీచింత, ఇంద్రాణి, రమాదేవి, వెంకటలక్ష్మి,కృష్ణ,జగదీశ్, ప్రసాద్,సుబ్బురామన్, లక్ష్మీనారాణ శర్మ పాటలు పాడారు. గాయనీ గాయకులను ఈ సందర్భంగా సత్కరించారు.



## భారతదేశ క్రైస్తవ సంఘ చరిత్ర - పుస్తకావిష్కరణ!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : జేమ్స్ తానేటి రచించిన భారతదేశ క్రైస్తవ సంఘ చరిత్ర పుస్తకావిష్కరణ గాందీనగర్ లోని ఏసీ టీ సీ క్యాంపస్ లో జరిగింది.మన భాషలో మన కోణంలో క్రైస్తవ సం ఘాల చరిత్ర బోధించెందుకు పాఠ్యాం శాలుగా పుస్తకాల కొరత ఉందని జేమ్స్ తెలిపారు.అర్ధమయ్యే తెలుగులో ముందు తరాల వారికోసం ఈ పుస్తకం తాను రాసానని తెలిపారు.సాహితీవేత్త మెర్సీ మార్గరేట్ ఏ కార్యక్రమాన్ని సమన్వయము చేశారు. కురియోస్ పబ్లికేషన్స్ ఈ పుస్తకాన్ని విలువరించింది.ఏసీ టీసీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. గోసల వరప్రసాద్ డా. ఆశీర్వాదం బి.సునీల్ వరకుమార్ డా. జోసెఫ్ ప్రభాకర్ పరంజ్యోతి పబ్లిషర్ తిమోతి ముత్యాల అతిథులుగా పాల్గొన్నారు

## ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు

- కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీను బాబు
- డిమార్ట్ సమీపంలో ప్రమాదాల నివారణకు కీలక చర్య
- నర్సాపూర్ రోడ్డులో బ్లాక్ స్పాట్ వద్ద యూ-టర్న్ మూసివేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ ప్రాంతంలో తక్షణ ఉపశమన చర్యగా యూ-టర్న్?ను బారికేడ్లతో పూర్తిగా మూసివేస్తున్నట్లు కూకట్?పల్లి మోటార్ వెహికల్ ఇన్?స్పెక్టర్ (ఎంవీఐ) శ్రీను బాబు తెలిపారు. రోడ్డు భద్రత--2026 కార్యక్రమాల్లో భాగంగా, డీమార్ట్ సమీపంలోని నర్సాపూర్ రోడ్డులో ఉన్న ప్రమాదకర బ్లాక్ స్పాట్?ను అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ఈ ప్రాంతంలో ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా యూ-టర్న్?ను బారికేడ్లతో మూసివేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు తో పాటు కూకట్?పల్లి మోటార్ వెహికల్ ఇన్?స్పెక్టర్ (ఎంవీఐ) శ్రీను బాబు పాల్గొని రోడ్డు పరిస్థితులు, వాహనాల రాకపోకలను పరిశీలించారు. అకస్మాత్తుగా యూ-టర్న్ తీసుకోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను అరికట్టడమే ఈ చర్యల లక్ష్యమని అధికారులు తెలిపారు. రోడ్డు భద్రత--2026 లక్ష్యంగా, ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్?లను గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపడుతున్నామని అధికారులు పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ చర్యలతో నర్సాపూర్ రోడ్డులో ప్రయాణించే వాహనదారులకు భద్రత మరింత మెరుగవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## గుంతకల్లు డివిజన్‌లో భద్రతా తనిఖీ నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్?న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గుంతకల్లు డివిజన్?లోని గుంతకల్లు రైల్వే స్టేషన్?తో సహా బళ్లారి–గుంతకల్–డోన్–నంద్యాల సెక్షన్?ను భద్రతా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు గుంతకల్లు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర ఎస్. గుప్తా, ప్రధాన విభాగాధిపతులు, ప్రధాన కార్యాలయం, డివిజన్ కు చెందిన ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. జనరల్ మేనేజర్ బళ్లారి నుండి రియర్ విండో తనిఖీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే ట్రాక్?ల భద్రతా అంశాలను శికర్వ్ నెం. 19 (కి.మీ. 283) మరియు కర్వ్ 22 (కి.మీ. నెం. 238)రి, లెవెల్ క్రాసింగ్?లను శిఎల్?సి 118 ఎల్?సి 154రి, సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనలు, ఆ సెక్షన్?లోని ప్రముఖ స్టేషన్లను పరిశీలించారు. గేట్?మెన్?లతో పని పరిస్థితుల గురించి చర్చించారు. జనరల్ మేనేజర్ గుంతకల్లు లోని మెడికల్ రిలీఫ్ వ్యాన్, యాక్సిడెంట్ రిలీఫ్ రైలులో అందుబాటులో ఉన్న సంసిద్ధతను, సౌకర్యాలను పరిశీలించారు. గుంతకల్లు రైల్వే స్టేషన్?లో జరిగిన భద్రతా సెమినార్?లో పాల్గొని "ఆటోమేటిక్ సిగ్నలింగ్ "," లోకేషన్స్ ఆఫ్ రైట్ హ్యాండ్ సిగ్నల్స్" పై సమాచార కరపత్రాలను విడుదల చేశారు. ఆయన గుంతకల్లు రైల్వే స్టేషన్?లోని క్రూ లాబీ తనిఖీలో లోకో పైలట్లు ఒ రైలు మేనేజర్లతో సంభాషించారు మరియు రన్నింగ్ రూమ్?లో అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. జనరల్ మేనేజర్ తనిఖీ సమయంలో, ? 46.41 కోట్ల వ్యయంతో జరుగుతున్న పునరాభివృద్ధి డోన్ అమృత్ స్టేషన్?లో పనులను సమీక్షించారు. ప్రయాణీకుల సౌకర్యాలను పెంచడానికి సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాణ్యం స్టేషన్?లో, జనరల్ మేనేజర్ ప్లాట్?ఫామ్?లపై ప్రయాణీకుల సౌకర్యాలను పరిశీలించారు మరియు దివ్యాంగజనుల టాయిలెట్లను పరిశీలించారు. తనిఖీ సమయంలో మాజీ ఎంపీ సూర్యప్రకాష్ రెడ్డితో సహా అనేక మంది ప్రజా ప్రతినిధులు జనరల్ మేనేజర్?ను కలిశారు. స్థానిక అవసరాలను తెలియజేసే తమ విజ్ఞప్తులను సమర్పించారు. తనిఖీ సమయంలో, జనరల్ మేనేజర్ సిబ్బందితో సంభాషించి, రోజువారీ పనిలో సాధారణంగా ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# క్రీడాపోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొదిస్తాయి

★మైసిగండిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ ప్రేమజవహర్‌లాల్ నాయక్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 20): క్రీడాపోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కడ్తాల్ మండలం మైసిగండి సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ అన్నారు. గ్రామీణ క్రీడాకారుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు మైసిగండిలో యువతకు ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ఉపసర్పంచ్ కేతావత్ హీరాసింగ్‌నాయక్, వార్డుసభ్యులు, నాయకులతో కలిసి సర్పంచ్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిలకు ఎదగాలని కోరారు. క్రీడాకారులకు తమవంతు ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుమన్, మాజీ వార్డు సభ్యులు తులసి రామ్ నాయక్, నాయకులు కృష్ణ, సాయికుమార్, సికిందర్, సర్దార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సస్టైనబిలిటీ సూపర్ స్టార్ అవార్డు పొందిన ది ప్రీమియా అకాడమీ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్?కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ విద్యాసంస్థ ది ప్రీమియా అకాడమీకి గోషార్పెనర్ నిర్వహించిన సస్టైనబిలిటీ సూపర్?స్టార్ 2025 కాన్క్లేవ్లో ప్రతిష్టాత్మక సస్టైనబిలిటీ సూపర్?స్టార్ అవార్డు లభించింది. స్థిరమైన అభివృద్ధి, విలువల ఆధారిత విద్య, సమాజం మరియు పర్యావరణంపై బాధ్యతతో కూడిన కార్యక్రమాల ద్వారా విశిష్ట సేవలందిస్తున్న సంస్థలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితమవకుండా, జీవితానికి అవసరమైన మానవీయ విలువలు, బాధ్యతాభావం, పర్యావరణ అవగాహనను విద్యార్థుల్లో పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని ది ప్రీమియా అకాడమీ ఈ సందర్భంగా వెల్లడించింది. పాఠ్యాంశాలు, క్యాంపస్ వాతావరణం, రోజువారీ బోధనలో స్థిరత్వాన్ని సమగ్రంగా అమలు చేస్తూ భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యా నమూనాను అకాడమీ అందిస్తున్నట్లు పేర్కొంది. సమాజం మరియు పర్యావరణానికి బాధ్యత వహిస్తూ దీర్ఘకాల ప్రయోజనాలను ఎలా సాధించాలన్న అంశంపై ఈ కాన్క్లేవ్?లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు చర్చించారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను విద్యలో భాగం చేస్తూ, లక్ష్యంతో కూడిన బోధనా విధానాలను అమలు చేస్తున్న సంస్థగా ది ప్రీమియా అకాడమీ ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా ది ప్రీమియా అకాడమీ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సిందూరి రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతీయ స్థాయి గుర్తింపు తమ విద్యా లక్ష్యాలకు లభించిన గొప్ప ప్రోత్సాహమని తెలిపారు. సస్టైనబిలిటీ అనేది కేవలం ఒక విధానం కాదు, అది ఆలోచన విధానం మరియు జీవన శైలిగా విద్యార్థులు అలవర్చుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రిన్సిపల్ తృప్తి రావు మాట్లాడుతూ, ఈ అవార్డు తమ విద్యా విధానానికి మరింత బలాన్ని చేకూర్చిందని, సమాజంలో సానుకూల మార్పు తీసుకొచ్చే బాధ్యతాయుత విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

## "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః "సూర్య" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. బెజ్జంశెట్టి నాగేందర్ మంగళవారం తన ఛాంబర్‌లో ఆసుపత్రి వైద్యాధికారులతోకల్సి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా. దామోదర్‌రావు, డా. రాజ్‌కుమార్, డా. రాజీవ్‌సింగ్‌తోపాటు విజయానంద్, లక్ష్మి, సందీప్, శ్రీలత, సూర్య దినపత్రిక సిటీ స్టాఫ్ రిపోర్టర్ జి. శ్రీనివాస్‌జీ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై నోటీసులతో సరి చర్యలు ఎక్కడ మరి

**-నోటీసులతో సరి.... చర్యలు ఎక్కడ మరి....? - అధికారుల హెచ్చరికలను తుంగలో తొక్కుతున్న అక్రమ నిర్మాణ దారులు, సర్కిల్ ఆదాయానికి భారీగా గండి -నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న సర్కిల్ అధికారులు**








తుర్కయంజాల్, మేజర్ న్యూస్, ( జనవరి 20 ) :ఆదిభట్ల సర్కిల్లోని తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్ ల పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూర్, తుర్కయంజాల్ డివిజన్ లో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున నిర్మించడంతో సర్కిల్ ఆదాయానికి భారీగా గండి పడుతుందని స్థానికులో పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. డివిజన్ లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా భారీ స్థాయిలో కమర్షియల్ షెడ్డు నిర్మాణాలు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. తొర్రూర్ డివిజన్ పరిధిలోని సైబర్ సిటీలో నిర్మిస్తున్న భారీ షెడ్డు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని గుర్తించిన సర్కిల్ అధికారులు నిర్మాణ పనులను నిలివేసి ప్రభుత్వ అనుమతులతో నిర్మాణ పనులు కొనసాగించుకోవాలని అధికారులు పల్ మార్లు నిర్మాణాదారులను హేచ్చరించారు. అయినా అధికారుల హెచ్చరికలను ఉల్లంగిస్తూ ఆ అక్రమ షెడ్డు నిర్మాణ పనులను పూర్తిగా కొనసాగించుకుంటూ రావడంతో అధికారులు నిర్మాణాదారులకు మరోమారు హెచ్చరిక నోటీసులు జారీ చేశారు. అధికారుల హెచ్చరిక నోటీసులను పెడ చెవిన పెట్టిన సదరు నిర్మాణాదారులు యధావిధిగా నిర్మాణాలు కొనసాగించడంతో స్థానికంగా నోటీసుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం సదరు అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీచేసి చేతులు దులుపుకుంటున్నారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ నిర్మాణాదారులు విచ్చలవిడిగా రెచ్చి పోయి నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణలో జారీ చేస్తున్న అధికారుల నోటీసులు అభాసుపాలవుతున్నాయి. సర్కిల్ డిప్యూటీ కమీషనర్ కానీ, టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ, కిందిస్థాయి సిబ్బంది అక్రమ నిర్మాణాలు జరిగే చోటుకి వెళ్లి అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డు యాజమానులకు నోటీసులు ఇచ్చి వెళ్లగానే యజమానులు నోటీసులను పక్కన పడేసి నిర్మాణాలను కొనసాగించారు. ఎన్నో అక్రమ నిర్మాణాలకు, వందలాది నోటీసులు ఇచ్చినా ఫలితం శూన్యమని స్థానికంగా పెద్ద ఎత్తున విమర్శలు గుప్పుమంటున్నాయి. దీన్ని బట్టి ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్ పరిధిలో అధికారుల పర్యవేక్షణ తూ తూ మంత్రంగా జరుగుతుందని పలువురు మండిపడ్తున్నారు. వెంటనే జోనల్ కమీషనర్, జిల్లా కలెక్టరు లు స్పందించి అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని, సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై తక్షణమే చర్యలు తీసుకొని సర్కిల్ అభివృద్ధికి తోడ్పడాలని స్థానికులు కోరుతున్నారు.

## జెడ్సీ సంచిత్ గంగ్వార్ ని కలిసిన కార్పొరేటర్ కొత్తపల్లి మీనా

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ ని మంగళవారం నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె, నేరేడ్?మెట్ డివిజన్ కు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. నేరేడ్?మెట్, యాప్రాల్ పరిధిలో కొత్తగా రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలని ప్రతిపాదనలు అందజేశారు. ముఖ్యంగా కొన్ని కాలనీలకు తక్షణమే రోడ్లు అవసర మని కోరారు. నేరేడ్?మెట్ చౌరస్తా వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్?కు గత కొన్ని నెలలుగా ఆప రేషన్ అండ్ మెయింటెనెన్స్ లేదని, వెంటనే మెయింటెనెన్స్ ఏజెన్సీకి అప్పగించి, లిఫ్టను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె కోరారు.